**శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం**

**పశు పరిశోధనా స్థానం,లాంఫారం, గుంటూరు-34, ఫోన్:+91-863-2524085**

**<u>పశువుల వేలము</u>**

**నెం. డి/౩౩/2017** తేది:18.07.2017

ది. 08.08.2017 ఉదయం గం. 09.00 లకు ఈ ఫారం ఆవరణలో ఒంగోలు జాతి పశువులు సుమారు 79 బహింరంగవేలము ద్వారా అమ్మబడును.యూనివర్సిటీ వారి నిబంధనల ప్రకారం వేలములో పాల్గొనదలచిన వారు వారి అధార్ కార్డు మరియు పట్టాదారు పాసు పుస్తక ప్రతిని విధిగా సమర్పించవలెను. ఇతర వివరముల కొరకు పని దినములలో పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరు కార్యాలయంలో సంప్రదించగలరు లేదా యూనివర్సిటీ వెబ్ సైట్ లో (www.svvu.edu.in) పొందగలరు.

**సం/ ఆఫీసర్ ఇన్ ఛార్జ్**

**శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం**
**పశు పరిశోధనా స్థానం,లాంఫారం, గుంటూరు-34, ఫోన్:+91-863-2524085**

# పశువుల వేలము

**నెం. డి/౩౩/2017** తేది:18.07.2017

ది. 08.08. 2017 ఉదయం గం. 09.00 లకు ఈ ఫారం ఆవరణలో ఒంగోలు జాతి పశువులు సుమారు 79 బహిరంగవేలము ద్వారా అమ్మబడును.

**వేలము నిబంధనలు:**

1. వేలము పాట లో పాల్గొనదలచిన వారు వారి అధార్ కార్డు మరియు పట్టాదారు పాసుపుస్తకం నకలును క్రింద అధికారికి సమర్పించిన తరువాతే వేలముకు అనుమతించబడును.
2. వేలము లో పాల్గొను వారు ధరావత్తుగా రూ.2000.00 సొమ్మును చెల్లించవలెను.
3. ధరావత్తు చెల్లించిన సమయంలో వారి సంభందిత ధృవీకరణ పత్రము సమర్పించగలరు.
4. వేలములో నెగ్గిన వారు ¼వ వంతు సొమ్మును చెల్లించి పూర్తి సొమ్మును పాట పూర్తి అయిన పిదప చెల్లించి పశువులను తోలుకొని పోవలెను
5. సొమ్ము చెల్లించినవారు పశువులనువారి సొంత భాద్యత పై పాట ముగిసిన 24 గంటలలోగా ఫారం నుండి తొలుకొని వెళ్ళవలెను.
6. పశువులను 24 గంటలలోపు తోలుకోని పోనియెడల పాట నెగ్గిన వారు మేపు ఖర్చులకు ప్రతి దినము పశువుకు రూ. 100.00 చొప్పున చెల్లించి సొంత భాద్యత పై తొలుకొని వెళ్ళవలెను. పాట ముగిసిన సమయం నుంచి పశువులను తోలుకోని వెళ్ళు వరకు పశువుకేమి నష్టము జరిగినను పాట నెగ్గిన వారే భాద్యత వహించాలి . దీనికి ఫారం అధికారులు ఎటువంటి బాధ్యత వహించరు.
7. వేలము నెగ్గిన వారు 10.08.17 లోపు పశువులను తోలుకొని వెళ్ళవలెను . లేనిచో వారు ధరావత్తుగా చెల్లించిన సొమ్ము ఫారంనకు జమచేయబడి వారు పశువులను తీసుకొని వెళ్ళు హక్కు కోల్పోవుదురు.
8. పాటదారులు ఫారం లోని భవనాలు, పంటలు, పశువులకు ఏ ఇతర ఆస్తిపాస్తులకు నష్టం కలుగచేయరాదు. ఒకవేళ తెలిసి గాని తెలియక గాని నష్టం కలగచేసినచో దాని పూర్తి విలువ పాటదారుని వద్ద నుండి వసూలు చేయు అధికారం ఈ కార్యాలయము వారికి కలదు.
9. వేలంలో నెగ్గిన వారు ¼ వ వంతు ఖరీదు చెల్లించకపోయినా, ఆ సొమ్ము చెల్లించి తక్కిన సొమ్ము చెల్లించకపోయినా ధరావత్తు కోల్పోవుదురు.
10. వేలము నిభంధనలలో పశువుల సంఖ్యలో మార్పులు చేర్పులు చేయుటకు వేలము కమిటీకి హక్కులు కలవు.
11. వేలము లో పాల్గొనదలచినవారు వేలము వేయు పశువులను ఫారం పని చేయు వేళలలో 06.08.17 నుండి చూసుకోనవచ్చును.

**సం/ఆఫీసర్ ఇన్ ఛార్జ్**
పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు